# బ్రహ్మకడిగిన పాదము

అన్నమాచార్య

బ్రహ్మకడిగిన పాదము ।
బ్రహ్మము దానె నీ పాదము ॥

చెలగి వసుధ గొలిచిన నీ పాదము ।
బలితల మోపిన పాదము ।
తలకక గగనము తన్నిన పాదము ।
బలరిపు గాచిన పాదము ॥

కామిని పాపము కడిగిన పాదము ।
పాముతల నిడిన పాదము ।
ప్రేమపు శ్రీసతి పిసికెడి పాదము ।
పామిడి తురగపు పాదము ॥

పరమ యోగులకు పరి పరి విధముల ।
వర మొసగెడి నీ పాదము ।
తిరు వేంకటగిరి తిరమని చూపిన ।
పరమ పదము నీ పాదము ॥